క్లుప్తంగా

ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి

- సోషల్ మీడియా ప్రతినిధులకు ఎమ్మెల్సీ భరత్ పిలుపు



గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ

కుప్పం రూరల్: కుప్పంలో పని చేస్తున్న వైఎస్సార్ సీపీ సోషియల్ మీడియా ప్రతినిధులకు చిత్తూరు ఎమ్మెల్సీ భరత్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు నవీన్‌కుమార్‌రాజు గురువారం గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలను సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని, అలాగే ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రచారం చేయాలని కోరారు.

ఘనంగా జగనన్న ఇళ్ల గృహ ప్రవేశాలు

రొంపిచెర్ల: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గురువారం బొమ్మయ్యగారిపల్లె గ్రామ పంచాయతీలోని జగనన్న కాలనీలో ఇళ్ల గృహ ప్రవేశాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఇబ్రహీంఖాన్, కోటా వెంకటరమణ, కరీముల్లా, సురేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు గురుకుల విద్యార్థులు



బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

సదుం: జిల్లా స్థాయి కౌశల్ క్విజ్ పోటీల్లో ఎంజేపీ గురుకుల విద్యార్థులు ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి బుధవారం తెలిపారు. కార్వేటినగరం డైట్ కాలేజీలో నిర్వహించిన పోటీల్లో మణి, రెడ్డిప్రసాద్, లక్ష్మీదీపక్ ప్రథమ స్థానం సాధించారని ఆయన చెప్పారు. 30న విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో వారు పాల్గొంటారని తెలిపారు.

ఆర్థికసాయం

కుప్పం రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని డి.కె.పల్లెకు చెందిన వృద్ధురాలు గౌరమ్మ అనారోగ్యంతో గురువారం మరణించింది. ఇది తెలుసుకున్న ఎమ్మెల్సీ భరత్ ఆమె అంత్యక్రియల నిమిత్తం రూ.10వేల ఆర్థిక సాయాన్ని పార్టీ నాయకులు కదిరప్ప, అరుణ్, భాస్కర్, మురుగన్ ద్వారా మృతురాలి కుటుంబానికి అందజేశారు.

కందూరులో శోభాయాత్ర



శోభాయాత్ర నిర్వహిస్తున్న ఆర్య వైశ్య నేతలు

సోమల: అయోధ్య ఆలయానికి సంబంధించిన అక్షింతలు కందూరులోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ సమీపంలోని శ్రీరామమూర్తి ఆలయానికి గురువారం చేరుకున్నాయి. వీటిని సేకరించి 250 కేజీల బియ్యం, నెయ్యిలో కలిపి పది గ్రామాలకు పంపిణీ చేయనున్నట్టు ఆర్య వైశ్య సంఘ నాయకులు తెలిపారు. గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. సురేష్ బాబు,కుమార్, ప్రసన్నలక్ష్మి, నరేంద్ర గుప్తా, నాగభూషణం పాల్గొన్నారు.

కళ్లద్దాల పంపిణీ

వి.కోట: గుమ్మిరెడ్డిపల్లెకు చెందిన 50 మంది వృద్ధులు, మహిళలకు, పురుషులకు ఇటీవల జగనన్న సురక్షలో కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో కొందరికి వైద్యులు కళ్లద్దాలను సిఫార్సు చేశారు. గురువారం కళ్లద్దాలు అందడంతో వారికి పంపిణీ చేశారు. పంచాయతీ సచివాలయాల కన్వీనర్ సోమశేఖర్, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్టీయూ నూతన కార్యవర్గం

చౌడేపల్లె: ఎస్టీయూ మండల నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఎన్నికల అధికారి బి.శ్రీధర్, పరిశీలకులు నారాయణస్వామి తెలిపారు. అధ్యక్షుడిగా లింగమూర్తి, ప్రధాన కార్యదర్శిగా వెంకట సుబ్బాచారి, ఆర్థిక కార్యదర్శిగా సుధాకర్ నాయుడు, గౌరవాధ్యక్షుడిగా బీఎస్.ప్రకాష్, అసోసియేట్ అధ్యక్షుడిగా ఏవీ.సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులుగా ఎస్.వెంకటస్వామి, పి.మోహన్, రమణప్ప, రెడ్డెప్ప, రమణయ్య, కార్యదర్శులుగా నాగరాజ, పీసీ విజియకుమారి, రేఖ, శివశంకర్‌రెడ్డి, ఆనంద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు చెప్పారు. అలాగే మహిళా విభాగం అధ్యక్షురాలిగా భారతి, కన్వీనర్‌గా సుమిత్రతోపాటు జిల్లా కౌన్సిలర్లు, ఉపాధ్యాయ వాణి కన్వీనర్, మైనార్టీ కన్వీనర్, సీపీఎస్ కన్వీనర్‌లను ఎన్నుకున్నట్టు తెలియజేశారు.



స్థానిక శివాలయంలో బుధవారం రాత్రి అయ్యప్ప భక్తులు అంబల పూజను ఘనంగా నిర్వహించారు.

-పలమనేరు

సంక్షేమ పాలనకు జగనన్న దిక్సూచి

- పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ
- మూడు నియోజకవర్గాల వ్యాప్తంగా ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు
- విస్తృతంగా సామాజిక సేవా కార్యక్రమాలు

పలమనేరు: రాష్ట్ర ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 51వ పుట్టినరోజు పురస్కరించుకుని గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ నాయకులు సామాజిక సేవా కార్యక్రమాలు విరివిగా నిర్వహించారు. స్థానిక ఏటీఎం సర్కిల్ వద్ద ఎమ్మెల్యే వెంకటేగౌడ నాయకులతో కలసి భారీ కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక రూరల్ కింగ్‌డమ్ ఆఫ్ డెవలప్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో టైలరింగ్‌లో శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మెషిన్లను ఎమ్మెల్యే పంపిణీ చేసి మాట్లాడారు. సంక్షేమ పాలనకు దిక్సూచిలా మారిన సీఎం నిండునూరేళ్లు ఆరోగ్యంగా ఉండి ప్రజలకు మరింతగా సేవచేయాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని సోషల్ మీడియా కార్యకర్తలకు గుర్తింపు కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి, ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, పట్టణ, రూరల్, గంగవరం మండలాల కన్వీనర్లు జాఫర్, బాలాజీనాయుడు, మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ మల్లిక, ఆస్పత్రి చైర్మన్ చెంగారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు గుల్జార్, రవి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర, వైస్ ఎంపీపీ గజేంద్ర, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చాన్మాకమాల్, రాష్ట్ర కార్యదర్శులు మురళీకృష్ణ, రంగన్న, సచివాలయాల కన్వీనర్ కోదండరామయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, ఆర్టీసీ సంఘనేత బాలక్రిష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆలయాల చైర్మన్లు, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, పార్టీ అనుబంధ విభాగాల నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గంగవరంలో..

గంగవరం: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద, కొత్తపల్లె, గండ్రాజుపల్లెలో నాయకులు, కార్యకర్తలు కలిసి సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, ఎంపీపీ వెంకటరమణ, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, గిరిరాజారెడ్డి, చలపతిరెడ్డి, రాధాక్రిష్ణ, పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లెలో..

బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లెలో డీసీసీబీ చైర్‌పర్సన్ మొగసాల రెడ్డెమ్మ కేక్ కట్ చేసి, అన్నదానం చేశారు. ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, రాజంపేట వైఎస్సార్ సీపీ ఎన్నికల పరిశీలకులు బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి, వైస్ ఎంపీపీలు నారాయణస్వామి, రూప, సర్పంచులు వెంకటేష్, బాలక్రిష్ణగౌడు, రాజప్ప, చంద్రమౌళి, దేవేంద్రరెడ్డి, నారాయణరెడ్డి, ఎంపీటీసీలు జగదీష్, నాగరాజ, భాస్కర్‌మొదలి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కార్తీక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే అన్ని సచివాలయాల్లో సంబరాలు నిర్వహించారు.



పలమనేరు: నాయకులతో కలసి కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ



శాంతిపురం: కేక్ కట్ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భరత్, నాయకులు

పుంగనూరులో..

పుంగనూరు: రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా , సీమ జిల్లాల మైనార్టీ సెల్ ఇన్‌చార్జ్ ఫక్రుద్దీన్ షరీఫ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు. తొలుత దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. మండల కార్యాలయంలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అలాగే బోయకొండ ఆలయ డైరెక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో బస్టాండులో అన్నదానం చేశారు. వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, వైస్ చైర్మన్ లలిత, కౌన్సిలర్లు, అభిమానులు పాల్గొన్నారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: స్థానిక బస్టాండులో 52 కేజీల భారీ కేక్ కట్ చేశారు. తొలుత దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే బస్టాండులో అన్నదానం చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, ఎంపీపీ రామమూర్తి, పార్టీ మండల కన్వీనర్ అంజిబాబు, మాజీ బోయకొండ ఆలయ కమిటీ చైర్మన్ మిద్దెంటి శంకర్‌నారాయణ, మాజీ ఎంపీపీలు రెడ్డిప్రకాష్, రుక్మిణమ్మ, వైస్ ఎంపీపీలు సుధాకర్‌రెడ్డి, నరసింహులు యాదవ్, పార్టీ చిత్తూరు, రాజంపేట సెగ్మెంట్ యూత్ అధ్యక్షుడు మిద్దెంటి కిషోర్‌బాబు, సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, పాల ఏకరి కార్పొరేషన్ డైరక్టర్ లడ్డూరమణ, పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ కళ్యాణ్‌భరత్, వాణిజ్య విభాగం రాష్ట్ర డైరెక్టర్ మంజునాథ్, బోయకొండ కమిటీ డైరెక్టర్ పవన్‌కుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీనేతలు పాల్గొన్నారు.

సోమలలో..

సోమల: మండల కేంద్రంలో సింగిల్ విండో చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఎంపీపీ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కేక్ కట్ చేశారు.అలాగే వైస్ ఎంపీపీ ప్రభాకర, ఏఎంసీ మాజీ చైర్మన్ అమాస మోహన్ ఆధ్వర్యంలో పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పెద్ద ఉప్పరపల్లెలో పార్టీ మండల కన్వీనర్ గంగాధరం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి శీలం భాస్కర్, ఏఎంసీ మాజీ చైర్మన్ నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ సయ్యద్‌బాషా, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, సీనియర్ నేతలు సాంబయ్య,వెంకటరమణ, బగ్గిడి నాగరాజ, కిరణ్, సూర్యనారాయణ రెడ్డి, రెడ్డెప్ప, చెంద్రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

సదుంలో..

సదుం: మండల కేంద్రంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్ రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం అన్నదానం చేశారు. ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి ప్రకాష్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ శివారెడ్డి, బోయకొండ ఆలయ కమిటీ మెంబర్ భాస్కర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

పులిచెర్లలో..

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు పీహెచ్‌సీలో రోగులకు ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి ఆధ్వర్యంలో పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. అనంతరం వైఎస్ ఆర్ విగ్రహానికి పూల మాలవేసి కేక్ కట్ చేశారు. జెడ్పీటీసీ మురళీధర్, వైస్ ఎంపీపీ రాశిప్రసాద్, మండల కన్వీనర్ నాదమునిరెడ్డి, జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు హేమసుందరరెడ్డి, రెడ్డీశ్వరరెడ్డి, నాగరాజ ప్రసాద్, ఎంపీటీసీలు పోకల చంద్ర, రెడ్డి అహమ్మద్, మంజుల, సర్పంచులు షుకూర్, నటరాజ, ప్రతాప్‌రెడ్డి, ప్రభాకర్, రాఘవరెడ్డి, భాస్కర రెడ్డి, గోవిందరెడ్డి, గోవర్ధన్ పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేసి, స్వీట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. అలాగే పేదలకు అన్నదానం చేశారు. ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ ఇబ్రహీంఖాన్, వైస్ ఎంపీపీ విజయశేఖర్, నాయకులు చెంచురెడ్డి, కోటా వెంకటరమణ, హలీం అలీఖాన్, లక్ష్మయ్య, చిన్న నాగరాజ, యుగంధర్ రెడ్డి, కరీముల్లా, సూర్య నారాయణరెడ్డి, శ్రీనాధనాయుడు, సురేంద్రనాయుడు, బాలాజి పాల్గొన్నారు.

వి.కోటలో..

వి.కోటలోని వైఎస్సార్ సర్కిల్‌లో ఎంపీపీ యువరాజు, రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు వేడుకలు నిర్వహించి అన్నదానం చేశారు. సీహెచ్‌సీలోని రోగులు, బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అలాగే బీసీ బాలికల హాస్టల్‌లో పీఎస్ఎన్ యువసేన సభ్యులు ఖలీల్, ఆరిఫ్ రూ.50 వేల విలువచేసే వాటర్ స్టోరేజ్ కంటైనర్, మ్యాట్‌లు మొదలైనవి అందజేశారు. మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బాలగురునాథ్, రాష్ట్ర కార్యదర్శి ఎస్‌ఏ గౌస్, వైస్ ఎంపీపీ తమీమ్‌ఖాన్, ఉప సర్పంచ్ అక్మల్, కృష్ణమూర్తి, కుమార్ రాజా, శశికళ, చలపతి, రమేష్, సర్పంచ్ శుభాష్ పాల్గొన్నారు. స్థానిక బీసీ హాస్టల్ బాలికలకు జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అన్నదానం చేసి మాట్లాడారు. విద్యార్థినులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.





వి.కోటలో అన్నదానం చేస్తున్న నాయకులు, పుంగనూరు: అన్నదానం చేస్తున్న చైర్మన్ అలీమ్‌బాషా





వి.కోట: హాస్టల్ విద్యార్థులకు వాటర్ స్టోరేజ్ కంటైనర్ ఇస్తున్న నాగరాజు, సోమల: పీహెచ్‌సీలో..



వి.కోట: అన్నదానం చేస్తున్న జెడ్పీ చైర్మన్



బైరెడ్డిపల్లె: కేక్ కట్ చేస్తున్న డీసీసీబీ చైర్‌పర్సన్



సదుం: అన్నదానం చేస్తున్న పెద్దిరెడ్డి, నేతలు



కల్లూరు పీహెచ్‌సీలో ..

కుప్పం నియోజకవర్గం

కుప్పం: కుప్పం బస్టాండు ప్రాంగణంలో వైఎస్సార్ విగ్రహం వద్ద ఎమ్మెల్సీ భరత్ కేక్ కట్ చేసి మాట్లాడారు. అలాగే మున్సిపాలిటీలో చిరు వ్యాపారులకు గేటు రుసుం రద్దు చేసిన నేపథ్యంలో వారికి గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. కుప్పం మండల పరిషత్ కార్యాలయంలో విద్యార్థులు సీఎం పాలనపై ప్రదర్శించిన నృత్యం ఆకట్టుకుంది. రెస్కో చైర్మన్ సెంథిల్ కుమార్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, మండల కన్వీనర్ మురుగేష్, ఎంపీపీ అశ్విని, జెడ్పీటీసీ శరవణ, స్థానిక కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రామకుప్పంలో..

రామకుప్పం: రామకుప్పంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం జన్మదిన వేడుకల్లో చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ భారీ కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, పార్టీ కో–కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు,పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శాంతిపురంలో..

శాంతిపురం: మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఎమ్మెల్సీ భరత్ ఆధ్వర్యంలో మహిళానేతలు కేక్ కట్ చేశారు. వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించి అన్నదానం చేశారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాసులు, రెస్కో మాజీ చైర్మన్ చక్రపాణిరెడ్డి పాల్గొన్నారు.

నూరేళ్లు వర్ధిల్లు జగన్ మామయ్యా!

- ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థుల కేరింతలు
- విద్యారంగంలో సరికొత్త విప్లవమన్న నాయకులు



పుంగనూరు: ట్యాబ్‌లు పొందిన విద్యార్థులతో ఎంపీపీ, ఎంఈఓలు, హెచ్ఎం



శాంతిపురం: విద్యార్థులతో ఎమ్మెల్సీ భరత్ తదితరులు



సోమలలో..

పుంగనూరు: స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో గురువారం హెచ్ఎం రుద్రాణి, కమిటీ చైర్మన్ గోపి ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు. 98 మంది విద్యార్థులకు ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి ట్యాబ్‌లను పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థినులు జగన్ మామయ్యా జిందాబాద్... మా మామయ్య నూరేళ్లు వర్ధిల్లాలి.. అంటూ నినాదాలు చేశారు.ఎంఈఓలు చంద్రశేఖర్‌రెడ్డి, రెడ్డెన్నశెట్టి, పార్టీ నాయకులు చంద్రారెడ్డి యాదవ్, పాపిరెడ్డి, సురేంద్ర పాల్గొన్నారు.

సోమలలో..

సోమల: స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను ఎంపీపీ ఈశ్వరయ్య, సింగిల్ విండో చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. తహసీల్దార్ శ్యాంప్రసాద్, ఎంపీడీఓ నాగరాజ మాట్లాడారు. వైస్ ఎంపీపీలు ప్రభాకర, సయ్యద్ బాషా, ఏఎంసీ మాజీ చైర్మన్ నాగేశ్వరరావు, వెంకటరమణ, జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మధు, ఎంఈఓ శివరత్నమ్మ, హెచ్ఎం నాగరాజ, హరినాథ, కరుణానిధి పాల్గొన్నారు.

మర్రిమాకులపల్లెలో..

చౌడేపల్లె: మండలంలోని మర్రిమాకులపల్లె ఉన్నత పాఠశాలలో 170మంది 8 వతరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్ కలిగిన ట్యాబ్‌లను ఎంపీపీ రామమూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, పార్టీ మండల కన్వీనర్ కన్వీనర్ అంజిబాబు తదితరులు పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి, నరసింహులు యాదవ్, సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ కళ్యాణ్‌భరత్, సర్పంచ్ షంషీర్, ఎంపీటీసీ శ్రీరాములు, డీసీసీబీ డైరెక్టర్ రమేష్‌బాబు, చిన్నప్ప, పీఎంసీ కమిటీ చైర్మన్ నరసింహులు, ఎంఈఓలు కేశవరెడ్డి, తిరుమలమ్మ, టీచర్లు పాల్గొన్నారు.

సదుంలో..

సదుం: స్థానిక ఎంజేపీ గురుకుల, జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేసి మాట్లాడారు. విద్యారంగంలో సరికొత్త విప్లవానికి సీఎం శ్రీకారం చుట్టారన్యానరు. ఎంఈఓలు శ్రీరాములు, దామోదర, రెడ్డెప్పరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, పుత్రాజు, హెచ్ఎం సుబ్రమణ్యం, ప్రిన్సిపల్ శ్రీనివాసులరెడ్డి, సర్పంచులు హనుమంతరెడ్డి, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.



కుప్పంలో..

పులిచెర్లలో..

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం150 మంది 8వతరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్, పార్టీ మండల కన్వీనర్ నాదమునిరెడ్డి, జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు హేమసుందరరెడ్డి, రెడ్డీశ్వరరెడ్డి, నాగరాజ ప్రసాద్, సర్పంచ్ షుకూర్, ఎంపీటీసీ రెడ్డి అహమ్మద్, ఎంఈఓలు సిద్ధరామయ్య, తాతయ్య, పాఠశాల కమిటీ చైర్మన్ రఫీ, హెచ్ఎం శ్రీవాణి పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌లను ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి పంపిణీ చేసి మాట్లాడారు. మండలంలో 301 మంది ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు మంజూరైనట్టు చేశారు. ఒక ట్యాబ్ విలువ రూ.32 వేలని చెప్పారు. కార్యక్రమంలో డీవైఈఓ ఆనందరెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, తహసీల్దార్ అమరనాథ్, ఎంపీడీఓ రాజేంద్ర, ఎంఈఓ శ్రీనివాసులు, సర్పంచ్ ఇబ్రహీంఖాన్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సరళ, ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

గంగవరంలో..

గంగవరం: కొత్తపల్లె జెడ్పీ హైస్కూల్ 32మంది విద్యార్థులకు సర్పంచ్ గిరిరాజారెడ్డి ఆధ్వర్యంలో ట్యాబ్స్ పంపిణీ చేశారు. హెచ్ఎం లీలారాణి, ఎస్ఎంసీ చైర్మన్ మార్కొండయ్య, ఉపసర్పంచ్ బాబు, నాయకులు చిట్టి, విజయ్, శివన్న, మునిరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పెద్దపంజాణిలో..


పెద్దపంజాణి: స్థానిక ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ఎంపీపీ ఎస్.రెడ్డెప్ప ట్యాబ్‌లను పంపిణీ చేశారు. మొదట విడతగా మండలానికి 170 ట్యాబ్‌లు అందాయన్నారు. మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాగారెడ్డి, ఎంఈఓ గోపాల్‌రెడ్డి, ఎంపీడీఓ అబ్దుల్ రహీం, జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, సర్పంచ్ అఖిల, పార్టీ నాయకులు రమేష్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

కుప్పం నియోజకవర్గం


కుప్పం/శాంతిపురం: కుప్పం, శాంతిపురంలో 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్సీ భరత్ పార్టీ నాయకులతో కలిసి ట్యాబ్‌లు పంపిణీ చేశారు.

రామకుప్పంలో..

రామకుప్పం: స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో మొత్తం 804 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. పార్టీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, తజ్‌ముల్ పాషా, ఎంఈఓ నారాయణ, టీచర్లు పాల్గొన్నారు.



చౌడేపల్లె: మర్రిమాకులపల్లె ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులు



పులిచెర్ల: కల్లూరులో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ









రొంపిచెర్లలో ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, గంగవరం: విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ చేస్తున్న సర్పంచ్, నాయకులు, పెద్దపంజాణి: ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

సైన్సుతోనే సమాజాభివృద్ధి



జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో జేవీవీ నాయకులు

పలమనేరు: సైన్సు పురోగతితోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని స్థానిక జన విజ్ఞాన వేదిక నాయకులు యుగంధర్‌బాబు అన్నారు. పలమనేరులో గురువారం మండల స్థాయి చెకుముఖి పోటీలను నిర్వహించారు. 150మంది విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు.జిల్లా స్థాయి పోటీలకు స్థానిక ప్రభుత్వ పాఠశాల, క్యాటిల్‌ఫామ్ హైస్కూల్, ప్రైవేటు పాఠశాలల విభాగంలో యూనివర్సల్ స్కూల్‌ను ఎంపిక చేశారు. జేవీవీ నాయకులు కుమారస్వామిరెడ్డి, బాల చైతన్య, బాబు, సుదర్శనాచారి, సీతారామయ్య, మునెప్పమొదలి, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరులో..



పుంగనూరులో..

పుంగనూరు: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం చెకుముఖి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఎంఈఓ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో 8, 9, 10 తరగతుల విద్యార్థులు 430 మంది పరీక్షలు ఈ టెస్ట్ రాశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే జనవరి 7న నిర్వహించే జిల్లా స్థాయి, ఫిబ్రవరి 10న నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలలో వీరు పాల్గొంటారని తెలిపారు. జనవిజ్ఞాన వేదిక కార్యదర్శి రామలింగప్ప పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లెలో..



బైరెడ్డిపల్లె: బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ

బైరెడ్డిపల్లె: స్థానిక జెడ్పీ హైస్కూల్లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముఖి టాలెంట్ టెస్ట్ విజేతలకు గురువారం బహుమతులు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో గురుకుల పాఠశాల విద్యార్థులు మొదటి, రెండవ స్థానం, మోడల్ స్కూల్ విద్యార్థులు మూడవ స్థానంలో, ప్రైవేటు పాఠశాలల విభాగంలో అగస్త్రీ టెక్నో స్కూల్ విద్యార్థులు మొదటి స్థానంలో విజేతలుగా నిలిచారు. వారికి ఎంఈఓ సుబ్రమణ్యం, హెచ్ఎం విశ్వనాథయ్య, జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు శశికుమార్, ప్రధాన కార్యదర్శి గౌస్‌బాషా బహుమతులు అందజేశారు.